రాగం : తాళం : గానం :
రచన : ఆచార్య జి.వి. సుబ్రమణ్యం సంగీతం : కె. రామాచారి

# 77. తొలిసారి

ప ॥ తొలిసారి పసిపాప – గిలిగింతలాటలో

నవరత్నములురాల నవ్వ నేర్చిన వేళ

ఆ తల్లి ఎద ఎంత ఆనందమున పొంగి

ఉయ్యాలలూగిందిలే ఉరవళ్లు పోయిందిలే ॥ తొలిసారి ॥

చ ॥ 1 తొలిసారి పసిపాప కలువ రేణిని గాంచి

గోరుముద్దల రుచులు ఆరగించిన వేళ

ఆ తల్లి యెద ఎంతో ఆనందమున మునిగి

అమృతమయమై పోయెలే అచ్చ తెనుగుగ మారెలె ॥ తొలిసారి ॥

చ ॥ 2 తొలిసారి పసిపాప పాలు త్రాగుచు తనను

అమ్మయని కమ్మగా ఆదరించిన వేళ

ఆ తల్లి యెద ఎంత ఆనందమున నెగసి

గంతులే వేసిందిలే చిందులే త్రొక్కిందిలే ॥ తొలిసారి ॥

చ ॥ 3 తొలిసారి పసిపాప కాలి అందెల మ్రోత

కులుకు రాయంచలే కాలు దువ్విన వేళ

ఆ తల్లి యెద ఎంతో ఆనందమున నాడి

పరవళ్లు త్రొక్కిందిలే పరుగులు తీసిందిలే ॥ తొలిసారి ॥

LITTLE MUSICIANS ACADEMY LMA INDIA Since 1999